ఊర్కొండపేట లో బక్రీద్ ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

ఊర్కొండ వుదయం ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో గురువారం స్థానిక ఈద్గాలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని బక్రీద్ పండుగ ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వివిధ పార్టీల చెందిన నాయకులు కూడా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎస్సై రమాదేవి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఈద్గా దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

సదాశివపేట కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా తోపాజి అనంత కిషన్

సంగారెడ్డి వుదయం.

సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి ఇంచార్జిగా, అలాగే మున్సిపల్ వ్యవహారాల ఇంచార్జిగా తోపాజి అనంత కిషన్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జగ్గా రెడ్డి నియమించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ కమిటీ నియామకాల వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు.పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు స్థానిక స్థాయిలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం పెంపొందించాలని తెలిపారు.అలాగే సమన్వయ కర్తలుగా కంబలపల్లి రాంరెడ్డి, సీడీసీ చైర్మన్ సిద్దన్న, బ్లాక్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులతో కలిసి సమిష్టిగా పనిచేయాలని జగ్గారెడ్డి సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మున్సిపల్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకత్వం కోరినట్లు సమాచారం.

పేట జిల్లాలో నేటి వరకు లక్ష 31 వేల 986 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట టౌన్ మే 28

(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లాలో గురువారం నాటికి 17,148 మంది రైతుల నుండి 1,31,986 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేయడం జరిగినదనీ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.దీని విలువ రూ.315.31 కోట్ల రూపాయలు దీనిలో 15986 వరకు మంది రైతులకు రూ.262 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగినదనీ,83 శాతం అలాగే మిగతా అమౌంట్ కూడా 48 గంటల్లో రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందనీ తెలిపారు.అదేవిధంగా మన జిల్లాలో అకాల వర్షాలకు ఎక్కడైనా ధాన్యం తడిసిన అధికారుల సమన్వయంతో వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుంది.అలాగే ధాన్యం కొనుగోలు కూడా మన జిల్లాలో 98 శాతం పూర్తిగా అవడం జరిగిందన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా రెండు రోజుల్లో కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు.

పెండ్లి రోజు వేడుకల్లో సందడి

30వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సీనియర్ రిపోర్టర్ పి నర్సింహులు

గద్వాల మే 28 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా గద్వాల నియోజకవర్గం పరిధిలోని ధరూర్ మండలం కేంద్రానికి చెందిన సీనియర్ రిపోర్టర్ పి నర్సింహులు పెండ్లి రోజు సందర్భంగా ఆనందోత్సాహాల మధ్య ప్రత్యేక వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సహచర జర్నలిస్టులు నర్సింహులుకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిజం రంగంలో ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.దాంపత్య జీవితం ఆనందంగా కొనసాగాల ని, ఆయురారోగ్యాలతో మరెన్నో విజయాలు సాధించాలని పలువురు అభినందనలు తెలియజేశారు.

హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలి

ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, మే 28,

(వుదయం ప్రతినిధి)

,శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమాన్ నారాయణ రామానుజ స్వామి వారి మంగళ శాసనాలతో వికాస తరంగిణి సమ్మర్ క్యాంపు ప్రగతి నగర్ లో మే 3వ తేదీ నుండి 28 వరకు ప్రగతినగర్ ఆలయ కమిటీ చైర్మన్ చల్లా సుదీర్ రెడ్డి, కమిటీ సభ్యులు సహకారంతో నిర్వహించారు. ముగింపు సందర్భంగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ ఆలయ చైర్మన్ చల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి తల్లి తండ్రులు శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి, వికాస తరంగిణి ప్రజ్ఞ వికాస్ స్టేట్ కోఆర్డినేటర్లు నీల, గాయత్రి, బాల, జోనల్ కమిటీ ఇంచార్జ్, సత్య జీవ స్కూల్ ప్రైమరీ, ఆలయ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లితండ్రులు

తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

బాచుపల్లి, మే 28,

(వుదయం ప్రతినిధి),

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పేదల పెన్నిధి, నటరత్న, ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలను వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ వాకలపూడి రవికిరణ్, నాగరాజు చౌదరి పర్యవేక్షణలో ఎన్టీఆర్ సర్కిల్ ప్రగతినగర్ లో ఎన్టీ ఆర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఎంసి నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, లీడర్ నరసింహ రెడ్డి, కాసాని వీరేష్ ముదిరాజ్, మేకల వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు, కోలన్ వీరేందర్ రెడ్డి, సుజాత, ఆంజనేయ వర్మ, సాంబ శివరెడ్డి, వందలాది మంది ఎన్టీఆర్ అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

తడిసిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

ధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి తావులేకుండా చూడాలి

ఓపీఎంఎస్ నమోదు, ట్రక్ షీట్లు, లోడింగ్, అన్‌లోడింగ్‌పై ఆరా

మిల్లుల వద్ద లారీలు ఆగకుండా తగు చర్యలు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ మే 28

(వుదయం ప్రతినిధి)

రైతులు పండించిన ప్రతి గింజకు సరైన ధర దక్కేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. రైతులు ధాన్యం అమ్మకానికి వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.తేమ కారణంగా తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.గురువారం నాడు జిల్లాలోని అచ్చంపేట మండలం పరిధిలోని చెన్నారం గ్రామంలోని లలిత ఉమా మహేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్‌తో పాటు నడింపల్లి గ్రామంలోని వెంకటేశ్వర కాటన్ మిల్లులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మిల్లులలో నిల్వ ఉంచిన వరి, మొక్కజొన్న ధాన్యం బస్తాల నిలువలను పరిశీలించి నిల్వ సామర్థ్యం, కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ వ్యవస్థపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మిల్లులలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలా నిల్వ చేస్తున్నారో, గిడ్డంగుల సామర్థ్యం ఎంత ఉందో, నాణ్యత పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వలో నిర్లక్ష్యం వహిస్తే నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని, కాబట్టి వర్షాల నేపథ్యంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరి, మొక్కజొన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేయాలని, నిల్వ గిడ్డంగులు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. హమాలీల సంఖ్య, అందుబాటులో ఉన్న హమాలీలు ఎంత మంది అనే వివరాలు తెలుసుకొని, అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా తూకం ప్రక్రియ, రవాణా ఏర్పాట్లు వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు అనంతరం వెంటనే మిల్లింగ్ ప్రక్రియకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను సక్రమంగా పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ప్రతి దశలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు, రవాణా, చెల్లింపుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులపై రైతుల అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. అధికారులు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలలో అచ్చంపేట తహసీల్దార్ సైదులు,సంబంధిత శాఖల అధికారులు, మిల్లుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

దామర గిద్దలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

దామరగిద్ద మే 28

(వుదయం ప్రతినిధి)

తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకలు గురు వారం దామరగిద్ద మండల కేంద్రంలో టీడీపీ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు రాము లు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపె ట్టారు.సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ ఎన్టీ ఆర్ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి యావత్ తెలు గు ప్రజల కీర్తి ప్రతిష్టలు ప్రపం చానికి చాటి చెప్పిన మహో న్నత వ్యక్తి అన్నారు. సమాజ మే దేవాలయం ప్రజలే దేవు ళ్ళు అన్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. సమాజం లో ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు ఆనాడే ఎన్టీఆర్ చెప్పడం జరిగిందన్నారు. బడుగు బల హీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలను చట్టసభలకు పంపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే చంద్రబాబు నాయుడు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన నాయకుడ న్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహా యుగపురుషుడు ఎన్టీ ఆర్ ఆరోజు మహిళలకు ఆస్థిల సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్ అయితే ఈరోజు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించా లని నిన్న మహానాడులో మనవడు నారా లోకేష్‌బాబు పార్టీ పరంగా టికెట్లు ఇచ్చి మహిళలకు పెద్దపీట వేయడం తాతకు తగ్గ మనవడు అని అనిపించుకు న్నాడ న్నారు. అదేవిధంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని నిన్న నారా లోకేష్ సభ ద్వారా తెలిపాడని పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు .ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు లింగరెడ్డిపల్లి సర్పంచ్ మొగులప్ప, వీరన్న గౌడ్, నారాయణగౌడ్ ,నరసప్ప, అనిమిరెడ్డి,హర్షవర్ధన్, కనకప్ప,తదితరులు పాల్గొన్నారు.అనంతరం దామరగిద్ద కార్యక్రమము ముగించుకొని మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలోని షాద్నగర్లో నిర్వహిస్తున్నటువంటి వర్చువల్ మహానాడు సందర్భంగా షాద్ నగర్ కు తరలి వెళ్లారు.

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి

ఎన్నికల బరిలో ఇరువురు అభ్యర్థులు 31న పోలింగ్

తెలంగాణ ఆర్యవైశ్య ఎన్నికల జిల్లా కన్వీనర్ మాచిపెద్ది శివకుమార్

నాగర్ కర్నూల్ మే 28

(వుదయం ప్రతినిధి)

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్ష ఎన్నికకు సంబంధించి మూడు నామినేషన్లు దాఖలు కాగా గురువారం ఎలిమే సత్యం తన నామినేషన్ ఉపసంహరించుకున్నారని దీంతో ఎన్నికల బరిలో బిల్ల కంటి హరిబాబు మరియు వాస రమేష్ బాబు ఉన్నారని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఎన్నికల కన్వీనర్ మాచిపెద్ది శివకుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31న ఆదివారం ఉదయం పది గంటల నుండి 5 గంటల వరకు పట్టణ అధ్యక్ష పదవికి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎన్నికల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు గంటల వరకు జరిగే ఎన్నికలలో ఓటర్ లిస్టులో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకొని పట్టణ అధ్యక్ష ఎన్నికకు సహకరించాలని కోరారు

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

మహబూబ్ నగర్ మే 28

(వుదయం ప్రతినిధి)

రాజాపూర్ మండలంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రవి నాయక్,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి గంప శ్రీనివాస్ లు రాజాపూర్, చిన్నవెల్లి గ్రామాలలో పి. ఏ .సి. ఎస్, ఐ.కె .పి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం సందర్శించి ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లను పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే సమీపంలోని రైస్ మిల్లులకు తరలించే చర్యల్లో భాగంగా ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరిగింది. ఇదే సమయంలో రవాణా కాంట్రాక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడిన అధికారులు అదనపు లారీలను అత్యవసరంగా ఏర్పాటు చేసి, ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న మొత్తం ధాన్యాన్ని వచ్చే మూడు రోజులలో పూర్తిస్థాయిలో తరలించేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత కొనుగోలు కేంద్రాల ఏజెన్సీలకు స్పష్టమైన సూచనలు చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు మరియు రవాణా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు.

జిల్లాస్థాయి ఏకలవ్య ఉత్తమ విద్యార్థుల పురస్కార ప్రదానం

నాగర్ కర్నూల్ మే 28

(వుదయం ప్రతినిధి)

జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏకలవ్య ఉత్తమ విద్యార్థుల పురస్కార ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎరుకల ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్ కుతాడి తిరుపతి హాజరయ్యారు. దళిత బహుజన రాజ్యాధికార సమైక్య రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి రవి, సభ అధ్యక్షులు టీచర్ పడిగే శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు.పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు 12 మంది, ఇంటర్ ప్రథమ సంవత్సరం 8 మంది, ద్వితీయ సంవత్సరం 9 మంది, డిగ్రీ చదువుతున్న 3 మందికి ప్రశంసా పత్రాలు, శాలువాలు, రివార్డులతో సన్మానించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కూడా అందజేశారు. జేఈఈ మెయిన్స్ సాధించిన విద్యార్థి సిద్ధార్థకు మెమెంటోతో సన్మానం చేశారు.ఎరుకల విద్యార్థులు చైతన్యవంతం కావడానికి విద్యాపరంగా అధిగమించాల్సిన ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిరుపతయ్య, డిప్యూటీ తహసీల్దార్ నారాయణ, మహబూబ్‌నగర్ ఎరుకల ఉద్యోగుల సంఘం నాయకులు వెంకట్రాములు, పర్వతాలు, కృష్ణయ్య, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి పడిగే బాలస్వామి, 21వ వార్డు కౌన్సిలర్ పడిగే శంకర్, గద్దంపల్లి వార్డు మెంబర్ రేనయ, షాయినపేట వార్డు మెంబర్ ముత్యాలు, కోర్టు సూపరింటెండెంట్ శ్రీనివాసులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తడిసిన , రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

జోగిపేట్.. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు మరింత ఘోష పెట్టకుండా ప్రభుత్వం వెంటనే తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. ఆందోల్ జోగిపేట్ బుధవారం వుదయం చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామంలో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేక ధాన్యం తడిసిపోయిందని, చెమటోడ్చి పండించిన అకాల వర్షంతో తడిసిపోవడం బాధాకరమని, ప్రభుత్వ అధికారుల సమన్వయ లోపం రైతులకు శాపంగా మారిందని, వాతావరణ శాఖ వర్షం పడుతుందని చెప్పిన ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 23 లక్షల సంచులు అవసరమైతే, 13 లక్షల సంచులు సరఫరా చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. సంచుల దారాలు, లారీల లోపంతో వరి ధాన్యం తరలించడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారన్నారు. ఇప్పటికే వర్షానికి సగం ధాన్యం కొట్టుకుపోయిందని, రంగు మారిన ధాన్యాన్ని సైతం రెండు మూడు రోజుల్లో రైతుల వద్ద నుండి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలి

ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నాగర్ కర్నూల్,

(వుదయం ప్రతినిధి)

ఇస్లాం మతానికి మూల స్తంభాలైన ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ సూత్రాలను పాటిస్తూ ముస్లింలు సోదర భావంతో ముందుకు సాగుతూ పండగలను జరుపుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి అన్నారు.గురువారం నాడుబక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవాళిని జాగృతపరిచి, మనలోని త్యాగనిరతిని చాటిచెప్పే ఈ పవిత్రమైన వేడుకను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, స్థానిక కౌన్సిలర్లు, మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

మిలిటెంట్ యాక్టివిటీ ప్లాన్..!

బాల్క సుమన్ కుట్ర

వికారాబాద్ బ్యూరో మే 28

(వుదయం బ్యూరో)

బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిలిటెంట్ యాక్టివిటీ ప్లాన్ చేయండి.. అవసరమైతే సింగరేణి భవన్‌ను తగలబెట్టండి అంటూ బీఆర్ఎస్ అనుబంధం బొగ్గు గని కార్మికం సంఘం నేతలకు ఆయన పిలుపునిచ్చారు. ఇలా చేయకపోతే కార్మికులు తమవైపు చూడరని.. సప్ప సప్పగా ఆందోళనలు, రైలు రోకోలు చేస్తే ఫలితం ఉండదన్నారు. అవసరమైతే జైలుకు పోయి రండి.. ఓ కేసు నమోదైతే గోల్డ్ మెడల్ వచ్చినట్లు అని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి. బాల్క సుమన్ బీఆర్ఎస్ నేత, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ బొగ్గు గని కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీబీజీకేఎస్‌కు కోల్ బెల్ట్ ఏరియాలో పూర్వ వైభం రావాలంటే.. ప్రెస్ మీట్లు పెట్టడం కాదు, మీటింగ్‌లు పెట్టడం, సోషల్ మీడియాలో పోస్టులు చేయడం కాదు.. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే సింగరేణి భవన్‌ను తగలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.మందమర్రి డివిజన్లో ప్రోగ్రా పెట్టుర్రి.. జీఎం ఆఫీసు కాలబెడదం. పోతేపోయింది ఓ నెల రోజులు పోయొత్తం. గోదావరిఖనిలో ఓ ప్రోగ్రాం పెట్టుర్రి.. ఈశ్వరన్నను ముందుపెట్టుర్రి.. కొత్త గూడెంలో రవనన్ను ముందు పెట్టుర్రి.. కార్మికులు మనల్ని ఓన్ చేసుకోవాలె. వీళ్లు మన కోసం తన్లాడుతున్నరు, కొట్లాడుతున్నరు, లాఠీఛార్జీలు అవుతున్నయ్, కష్టపడుతున్నారు, కేసులు అయితున్నయ్, ఇబ్బందులు అయితున్నయ్.. మా కోసం కొట్లాడినందుకు వీళ్లను ఈ డివిజన్ నుంచి ఆ డివిజన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసి పారేశ్రిరు.. వీళ్లను జైళ్ల బెట్టిర్రు.. అని వాళ్లకు ఫీలింగ్ రావాలె. మన సంఘం మీద, నాయకత్వం మీద ఓనర్‌షిప్ మీద రావాలె'' అని బాల్క సుమన్ వ్యాఖ్యానించారు.మన ఏరియాల గన్ని రైల్వే లైన్లు ఉన్నయ్. కోసిపారేయ్రిరి ఒక రోజు. రైలు రోకో అని పెట్టి రైలును కోసి పారేయ్రిరి.. సీరియస్‌గా జెప్తున్నా. నేను అనే పాయింట్ ఏందంటే మీరు సీరియస్ యాక్టివిటీ తీసుకుంటే తప్పా మీ దిక్కు కార్మిక వర్గం తిరిగి చూడదు. నేను చెప్పేది వాస్తమా కాదా మీరే ఆలోచించుకోండి. కాంగ్రెస్ మూడేళ్ల పాలనలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు గట్టిగ కొట్లాడితే.. ఎంత గట్టిగ మాట్లాడితే మంచిది.. ఆందోళనలు, రాస్తారోకోలు, రైలు రోకోలు సప్ప సప్పగ చేస్తే నడవదు. కొంచెం గట్టిగ చేయాలె. గట్టిగ జేస్తే మన దిక్కు తిరిగి చూస్తరు, మనల్ని ఓన్ చేసుకుంటరు, మన దిక్కు అస్తరు. పోయి రండి ఓ 45 రోజులు జైలుకు. జైలుకు పోయి వస్తే.. ఓ కేసు అయితే గోల్డ్ మెడల్ వచ్చినట్లు ఫీల్ కావాలి తప్పితే భయపడొద్దు అని బీఆర్ఎస్ నేత పిలుపునిచ్చారు. మిలిటెంట్ యాక్టివిటీతో మనల్ని ఆ వర్గం ఓన్ చేసుకుంటుంది. వీళ్లను ఓడగొట్టినం, ఎమ్మెల్యేలను ఓడగొట్టినం, ప్రభుత్వాన్ని పోగొట్టినం. అయిన కూడా వీళ్లు మనసులో పెట్టుకోకుండా మన కోసం కొట్లాడుతున్నారు. వీళ్లే మన బిడ్డలు, కాంగ్రెస్, బీజేపీ పరాయి వాళ్లు అనే ఫీలింగ్ కార్మిక లోకాని వస్తది. కాబట్టి మిలిటెంట్ యాక్టివిటీని కూడా సీరియస్‌గా తీసుకోవాలె. అవసరమైతే సింగరేణి భవన్‌ను కాలబెట్టండి. ఆ సీరియస్‌నెస్ యాక్టివిటీలో కనబడితే తప్పితే కార్మికులు మనవైపు రారు. వడ్ల కొనుగోలు సమస్య విషయంలో రైతులు రోడ్ల మీదకు రావడం లేదు. భీమారంలో హైవే దిగ్బంధిస్తే ఐదుగురే రైతులు వచ్చారు. మిగతా 6070 మంది మనోళ్లే. చెన్నూరులో కిష్టంపేట దగ్గర జాతీయ రహదారి మీద కూర్చుంటే నలుగురైదుగురే రైతులు, మిగతా 100 మంది మనోళ్లే. ఎవరూ వస్తలేరు. ధైర్యంగా ఎవరూ ముందుకు రావడం లేదు. వాళ్లు బయటకు రావాలంటే మనం మిలిటెంట్ యాక్టివిటీకి రూపకల్పన చేయాలె. దీని వల్ల మనకు దూరమైన వర్గాలు దగ్గరయితయి. అలుగుడు, గులుగుడు మొత్తం పీకుతయి. సంఘంలో రాజకీయాలు తగ్గుతయ్'' అని బాల్క సుమన్ వ్యాఖ్యానించారు..అబ్బే.. అలా అనలేదు..

దిద్దుబాటు చర్యలకు దిగిన సుమన్..

తాను మాట్లాడిన మాటలు బూమరాంగ్ అవ్వడంతో వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగిన సుమన్.. తన మాటలను 'ఫ్యాబ్రికేట్' చేశారంటూ తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కూడా తన మాటలను సమర్థించుకునే ప్రయత్నం తప్ప కనీస పశ్చాతాపం లేదని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ చేస్తున్న తీవ్ర విమర్శల ప్రభావంతో మరో అడుగుముందుకేసి సుమన్‌ఈ వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నారు.ఇప్పటికే రాష్ట్రంలో అగ్రశ్రేణి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తమ స్థాయిలు మరిచిపోయి విమర్శలు చేసుకుంటున్నారు. దాని ఫలితమే సుమన్ వ్యాఖ్యలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ వాతావరణం మరింత జుగుప్సాకరంగా మారినా ఆశ్చర్యం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కాకుంటే సుమన్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ కొంత డిఫెన్సులో పడిందని కొందరు వ్యాఖ్యానిస్తుండగా, కాంగ్రెస్ పై ఆ స్థాయిలో విరుచుకపడకపోతే తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం కష్టమంటూ సమర్థించుకునే వారున్నారు. అందుకే పార్టీ ముఖ్యనేతలు కూడా ఖండించకుండా మౌనం పాటిస్తున్నారని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదే అదునుగా కాంగ్రెస్ నేతలు కూడా బీఆర్ఎస్ పైన తమ దాడిని తీవ్రం చేశారంటున్నారు..బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసు నమోదుచెన్నూరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసు నమోదైంది. సింగరేణి ఆస్తులను తగలబెట్టాలని, కూల్చివేయాలని, మిలిటెంట్ యాక్టివిటీ చేపట్టాలంటూ బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై చర్యలు తీసుకోవాలని నాంపల్లి పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. దీంతో బాల్క సుమన్ పై సిటీ పోలీసులు కేసు నమోదు చేశారు.. పెద్ద మాటలు మాట్లాడితే పెద్ద నాయకుడు అయిపోతాడా..?నోరు జారారా? లేక పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే పెద్ద నాయకుడైపోతానని అనుకున్నారా? క్యాడర్‌లో జోష్ నింపబోయారా? ఏదైతేనేం.. బీఆరెస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన విధ్వంసకర వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సింగరేణి ఆఫీసు కాలబెట్టాలని, రైల్వే లైన్లు కోసేయాలని పిలుపునివ్వడం బీఆరెస్ అధినాయకత్వాన్ని డిఫెన్స్‌లో పడేసింది.బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సింగరేణి కార్మికుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారి రాజకీయ రచ్చను సృష్టిస్తున్నాయి. బాల్క సుమన్ తీరుపై కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు యాదృచ్ఛికమా? వ్యూహాత్మకమా? లేక ఫ్రస్టేషన్‌కు గురై మాట్లాడారా? అనే చర్చసాగుతోంది. సుమన్ మాటలు అనేక ప్రశ్నలు లేవనెత్తగా, తాను మాట్లాడిన మాటలను ఫ్యాబ్రికేట్ చేశారంటూ బాల్క కొత్త పల్లవి అందుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పైన ఎదురుదాడి చేయడం విమర్శలకు తావిచ్చింది. ఇప్పటికే ఈ అంశంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్.. డీజీపీకి ఫిర్యాదు చేయగా, బాల్క సుమన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భాన్ని కాంగ్రెస్ సీరియస్‌గా పరిగణిస్తూ.. బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నది.. మౌనం దాల్చిన కేటీఆర్, హరీశ్* రాష్ట్రంలో జరిగే విషయాలపైన మీడియా సమక్షంలోనో, ఎక్స్ ఖాతాలోనో క్షణాల్లో స్పందించే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్.. బాల్క వ్యాఖ్యలపై మౌనం పాటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ పై విమర్శలు చేసినపుడు, తీవ్ర ఆరోపణలు వ్యక్తమైనప్పుడు ఆ పార్టీ నేతలు వ్యూహాత్మకంగా మౌనం పాటించడం రివాజుగా మారిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గతంలో కవిత లిక్కర్ కేసుపైన, తాజాగా ఆమె చేసిన ఆరోపణల పైనా ఇతర సందర్భాల్లో 'మౌనాన్ని' ఆశ్రయించడం వారికి పరిపాటిగా మారిందంటున్నారు. తాజాగా బాల్క సుమన్ మాటల పైన ఈ నాయకులు ఖండించడమో.. సమర్ధించడమో చేయకుండా మౌనం పాటిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి..

తనిఖీలతో మానసిక ఒత్తిడి గురవుతున్న గ్రామీణ వైద్యులు

చర్ల మే 28(వుదయం ప్రతినిధి): చర్ల మండల పర్యటనకు వచ్చిన ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు కి వినతి పత్రం అందజేసిన గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రంలపై జిల్లా వైద్య అధికారుల బృందం తనిఖీలు చేస్తూ జరిమానాలు విధిస్తున్నారని దాని వల్ల గ్రామీణ వైద్యులు తీవ్రంగా నష్ట పోతున్నామని తద్వారా మానసిక ఒత్తిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని సంవత్సరాలుగా రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజలకు సేవ చేసిన మేము క్వాలిఫైడ్ డాక్టర్ వద్ద పది, పదిహేను సంవత్సరాల పనిచేసిన అనుభవం మాకు ఉందని అలాంటి మమ్మల్ని అధికారులు తనిఖీల పేరిట వేధించడం అన్యాయం అని తెలిపారు. ఇప్పటి ఇప్పుడు క్లీనిక్ లు మూసివేసి మేము ఏమి చెయ్యాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత మైన చదువులు చదువుకొని ఉద్యోగాలు రాకపోవడంతో అనుభవం ఉన్న డాక్టర్ల వద్ద పనిచేసి గ్రామాల్లో ప్రజలకు సేవ చేద్దాం అనే ఉద్దేశంతో పనిచేస్తున్న మాకు ఇలాంటి పరిస్థితులు రావడంతో కుటుంబాలు పోషించు కోలేక బజారున పడే పరిస్థితి ఉందని వాపోయారు. అధికారులు కొత్తగా వచ్చే వ్యాధులపై శిక్షణ ఇప్పించి ఏజన్సీ లో మమ్మల్ని వాడుకోవాలని కోరారు. తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి మాకు న్యాయం చెయ్యాలని వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పిఎంపి, ఇపి, సిపి జిల్లా అధ్యక్షులు పి. వెంకటేశ్వర్లు మండల గౌరవ అధ్యక్షులు కొప్పుల. రాంబాబు, మండల అధ్యక్షులు తాళ్లూరి. రంగారావు,
ప్రధాన కార్యదర్శి ఎడారి. శ్రీనివాస రావు మండల మాజీ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, పుప్పాల. రంజిత్ తదితరులు పాల్గొన్నారు

ఎన్టీఆర్ 103వ జయంతిని ఘనంగా నిర్వహించిన డీటీపీ నేతలు

నల్లగొండ ,మే28(వుదయం) : ఈరోజు నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. అనంతరం హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, నల్లగొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఎల్.వి. యాదవ్, దేవరకొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా కసిరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రస్తుతం కూడా ఆయా పథకాలను వివిధ ప్రభుత్వాలు పేర్లు మార్చి కొనసాగిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువత అభివృద్ధి కోసం అనేక ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. తుమ్మల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, ఐకేపీ నిర్వాహకుల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఎల్.వి. యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి వారి నాయకత్వాన్ని బలోపేతం చేసిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. పటేల్‌పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేసిన ఘనత కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు,తెలు అన్నారవి, కొండేటి దయాకర్, ఆరేళ్ల కొండలు, చిందాల సంపత్, ఆడెం తిరుపతయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ పనితీరుపై ఆగ్రహం

చర్ల మే 28.(వుదయం ప్రతినిధి): చర్ల తహసీల్దార్ పనితీరుపై చర్ల పర్యటనకు వచ్చిన ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు కి వినతి పత్రం అందజేసిన గోడ్వాన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం. సత్యనారాయణ. సత్యనారాయణ మాట్లాడుతూ తహసీల్దార్ శ్రీనివాస్ ఏజన్సీ లో షెడ్యూల్ చట్టాలను పరిగణలోకి తీసుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని. అనేక అక్రమాలకు పాల్పడుతున్నాని, కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లో జాప్యం చేస్తున్నాడని. ఏజన్సీ చట్టాలను అమలు చెయ్యడం లేదని ఆరోపించారు. భారత రాజ్యాంగ 5 వ షెడ్యూల్ ఏజన్సీ చట్టాలు ఉన్న 1/59,1/70 1996 పెసా చట్టాలను పూర్తి గా పక్కన పెట్టి మైదాన ప్రాంత తహసీల్దార్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చర్ల రెవిన్యూ అధికారుల తీరుమారక పోతే జూన్ లో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ కన్వీనర్ ఇర్పా. రాజు, జి. యస్. పి జిల్లా కార్యదర్శి గోంది లీలా ప్రసాద్ పాల్గొన్నారు

వంగరి సత్తయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

నల్లగొండ, మే28(వుదయం) : చర్లపల్లి మాజీ సర్పంచ్, మండల మాజీ వైస్ ఎంపీపీ కామ్రేడ్ వంగరి సత్తయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి అనారోగ్యంతో చర్లపల్లి లో మృతిచెందిన వంగరి సత్తయ్య పార్థివ దేహంపై గురువారం ఉదయం ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే కష్టజీవులు, పేదల కోసం దోపిడీ లేని సమాజ స్థాపనకు సుమారు 70 సంవత్సరాల పాటు నిరంతరం పోరాటాలు సాగించిన మహాయోధుడు సత్తయ్య అని కొనియాడారు. సర్పంచిగా, ఎంపీటీసీగా చర్లపల్లి గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ప్రజలు ఎక్కడ సమస్యలతో బాధపడుతున్నా అక్కడ ఎర్రజెండా భుజాన వేసుకుని ప్రత్యక్షంగా పోరాటాలు నిర్వహించి, అనేక మంది పేదలకు భూములు, ఇండ్లు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. చేనేత కుటుంబంలో జన్మించినప్పటికీ సమాజంలోని ప్రతి వర్గం సమస్యలపై స్పందిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేశారని గుర్తుచేశారు.వంగరి సత్తయ్య ఆశయమైన దోపిడీ లేని కష్టజీవుల రాజ్యం సాధించే వరకు కార్యకర్తలంతా పోరాటాల్లో కొనసాగడమే ఆయనకు ఘన నివాళి అవుతుందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు ఊట్కూరు నారాయణరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గుండాల నరేష్, బొల్లు రవీందర్, వారి కుమారుడు వంగరి రమేష్, చర్లపల్లిమర్రిగూడెం పార్టీ సీనియర్ సభ్యులు కదారి నరసింహ, కర్నాటి శ్రీరంగం, గౌరీదేవి మధుసూదన్, గంజి రాజేష్, కత్తుల యాదయ్య, లకపాక రాజు, రాపోలు చంద్రయ్య పాల్గొన్నారు.

ఈతవాగు వంతెన పరిశీలించిన ఎంఎల్ఏ

చర్ల మే 28.వుదయం ప్రతినిధి

మన్యంలో రహదారులు వంతెన నిర్మాణాలకు తొలి ప్రాధాన్యత ఇస్తానన్న ఎమ్మెల్యే తెల్లం. వెంకట్రావు గురువారం చర్ల పర్యటనకు వచ్చిన తెల్లం. వెంకట్రావ్ ఈత వాగు లో లెవెల్ వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడున్న పరిస్థితులు పై తనకు పూర్తిగా అవగాహన ఉన్నదని ఈ ప్రాంత ప్రజలు వర్షాకాలం ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసని. కాంగ్రెస్ ప్రభుత్వం ఏజన్సీ ప్రాంతంలో ఉన్న రహదారులు, బిడ్జి నిర్మాణాలకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలిపారు.
ఈతవాగు వంతెన నిర్మాణానికి 2 కోట్ల రూపాయల నిధులకు ప్రతిపాదన చేశామని త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈత వాగు వంతెన లేకపోవడం వల్ల వర్షాకాలం వచ్చిందంటే లింగాపురం, గొంపల్లి, కొత్తపల్లి, మొగళ్ళిపల్లి, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు ఈతవాగు బ్రిడ్జి హామీ పై ఈ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఆత్మ కమీటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంక రాజు,జవ్వాది రవికుమార్ ముమ్మినేని అరవింద్,పోలిన రాంచద్రరావు, బ్రహ్మానంద రెడ్డి, ఆలెం. ఈశ్వర్, రాయుడు తదితరులు పాల్గొన్నారు

అన్ని ధనల కన్నా అన్న దానం మిన్న: ఎండీ అఖిల్

యాదాద్రి భువనగిరి,మే28(వుదయం): భువనగిరి పట్టణం లోని స్థానిక జంజానా గూడ వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా భువనగిరి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఫాతే మొహమ్మద్ జ్ఞాపకార్థంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు అన్ని ధనలకన్నా అన్న దానం మిన్న అని తెలిపారు ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు ఎండీ జలీల్ ఎండీ రిజవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి : పెద్దిరెడ్డి రాజా

సూర్యాపేట, వుదయం మే 28: మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, సినీ దిగ్గజం నందమూరి తారక రామారావు 103వ జయంతిని సూర్యాపేటలోని నల్లాల బావి చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు.డిసి కార్యదర్శి, ఎన్టీఆర్ అభిమాని నేరెళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రాజా మాట్లాడుతూ, "40 ఏళ్లకు పైగా తెలుగు సినిమాకు వెలుగునిచ్చిన ఎన్టీఆర్ దేవుడి పాత్రలకు ప్రాణం పోశారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలకే సీఎం పీఠం ఎక్కి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహానేత. బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం. అలాంటి మహోన్నత వ్యక్తి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం,
ప్రధాని మోదీ వచ్చే జయంతి నాటికి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ పెద్దిరెడ్డి కళ్యాణ్, డిసిసి కార్యదర్శి షేక్ మీరా, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలెబోయిన నర్సయ్య, కొండగడుపుల సూరయ్య,శ్రీపాది శంకర్, పొదిళ హరి, జితేందర్, బాణాల హరి, ఎల్గూరి వెంకటేశ్వర్లు, కొండా రాజేష్, నేరెళ్ల నరేష్, జాని మియా, గుణగంటి కృష్ణ పాల్గొన్నారు.

103 వ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట మే 28 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు తెలుగు ప్రజల ఆత్మ గౌరవ ప్రతీక స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత రాజకీయాల్లోనే కాకుండా సినీరంగం లోకూడా విశిష్టసేవలు అందించారని కొనియాడారు పేదప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారుతెలుగువారి గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. అదేవిధంగా దమ్మపేట లో నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకొని దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దమ్మపేట బాలాజీ సెంటర్లో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా దమ్మపేటలో చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోతినేని శ్రీరామ వెంకటరావు ఇంటి ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది
ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎండి వలీబాషా, నాయుడు వీరస్వామి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, భోగి సత్యం, చక్రపు ప్రసాదు, చిర్రా ధర్మారావు, దయాకర్ బాబురావు, గడ్డిపాటి సత్యం, బొల్ల మోహన్ రావు, పాల్గొన్నారు

కాకునూరి మహేందర్ ను సన్మానించి న కుంభం

యాదాద్రి భువనగిరి..,మే28(వుదయం): ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నియమితులు అయినా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకునూరి మహేందర్ గారికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు శాల్వా తు సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు పార్టీ కొసం పని చేసే ప్రతి కార్యకర్త కు గుర్తింపు పార్టీ లో ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తాంగేళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటశ్వర్ల కూర వెంకటేష్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్ జాలిగాం వేగ్నేష్ బాబు రావు నర్సింహా యాదగిరి తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడిగా పిట్టల పరమేష్

యాదాద్రి భువనగిరి..,మే28(వుదయం): తెలంగాణ ఉద్యమంలో భువనగిరి మండలంలో కీలకంగా 2009 నుండి 2014 వరకు పనిచేస్తూ అటు కార్మికులను అటు గ్రామాల నుంచి ప్రజలను బోనగిరి కేంద్రంగా కార్యక్రమాల్లో రిలే నిరాహార దీక్షలో మరియు వంట వార్పు కార్యక్రమాల్లో మరి ప్రజల్ని సమీకరించి ఉద్యమ వైపు నడిపించినందుల తనను గుర్తిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ గారు తెలంగాణ ఉద్యమకారుల సంఘం నుండి భువనగిరి మండల అధ్యక్షుడిగా పిట్టల పరమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ నియామకము తక్షణము అమల్లోకి వస్తుందని తెలియజేస్తున్నాం
మేము త్వరలో భూ పోరాటం నిర్వహించబోతున్నం అని రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ గారు తెలిపారు

ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి
కుక్కడపు శ్రీనివాస రావు

సూర్యాపేట, వుదయం మే 28: ఈ నెల 29 శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్‌లో జరిగే ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష అభ్యర్థి కుక్కడపు శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 31న జరిగే ఎన్నికల్లో తనను పట్టణ అధ్యక్షుడిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టణ ఆర్యవైశ్య సంఘాన్ని బలోపేతం చేస్తానని, పేద ఆర్య వైశ్యులకు ఆర్థిక చేయూత అందిస్తానని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుడు తన తండ్రి కుక్కడపు జానకీ రామయ్య బాటలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. గత ఎన్నికల్లో పెద్దల మాట మేరకు తప్పుకున్నానని, ఈసారి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పాల్వాయి రవీందర్, వాసా నరసింహారావు, రేపాల యాదగిరి, కర్నాటి వంశీ, బొమ్మిడి శ్రీను, దేవరశెట్టి రాజా, చెక్క లక్ష్మయ్య పాల్గొన్నారు.

యువజన – విద్య రంగాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నాం

కల్లూరు ధర్మేంద్ర
ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
యాదాద్రి భువనగిరి

దేశ భవిష్యత్తు అయిన యువతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని,ఒకవైపు నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతుండగా, మరోవైపు విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టివేస్తూ సామాన్య విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నారని, యువత భవిష్యత్తుతో ఆటలాడుతున్న పాలకుల వైఖరిని అఖిల భారత యువజన సమాఖ్య తీవ్రంగా ఖండిస్తోందని కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సమావేశం భువనగిరి లోని సీపీఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువతను మోసం చేసిందన్నారు . ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగ అవకాశాలను కుదిస్తోందన్నారు . రైల్వేలు, బ్యాంకులు, రక్షణ రంగం, విద్యుత్ రంగాల్లో ఖాళీలను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్ విధానాన్ని ప్రోత్సహిస్తోందని, ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామకాలలో ఆలస్యం, పరీక్షల రద్దులు యువతలో తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయని విమర్శించారు. ఇక విద్యారంగంలో నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తూ, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారన్నారు . ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, ఫీజుల పెంపు వంటి సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కూడా యువజన - విద్య సమస్యల పరిష్కారంలో స్పష్టమైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలని, ప్రశ్నపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు కేటాయించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలని,కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి. మాట్లాడుతూ పాలకులు నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు, విద్యార్థి హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో యువత తీవ్ర అసంతృప్తితో ఉందన్నారు . ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆ దిశగా సరైన ప్రణాళికలు కనిపించడం లేదన్నారు .ఈ పరిస్థితుల్లో యువత భవిష్యత్తును కాపాడేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని వారు తెలిపారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. నయీమ్, జిల్లా సమితి సభ్యులు నర్సింహా చారి, శోభన్ బాబు, ఆనంతుల నర్సింహా, కంబాల రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలి
కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ, మే 28: మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ గుమస్తాల కాలనీలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, జూన్ 2 నాటికి అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేయాలని అధికారులను కోరారు.అనంతరం మిర్యాలగూడ ఆర్‌డీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సీసీ రోడ్లు, వాటర్ ట్యాంకులు, తాగునీటి ట్యాపులు, విద్యుత్ సౌకర్యాలు, కిటికీలకు గ్లాసులు, బాత్రూములు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్ట్రీట్ లైట్లు తదితర పనులను పూర్తి చేసి ఇళ్లను అప్పగించేందుకు సిద్ధం ... తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు.అలాగే పార్కులు, వాటర్ ప్లాంట్లు, గదుల శుభ్రత, సానిటేషన్, మరుగుదొడ్లు, మొక్కల నాటడం, మిషన్ భగీరథ నీటి సరఫరా, ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు, పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి నీటి ట్యాపులు, ఎలక్ట్రికల్ లైన్లు, పంప్ హౌస్‌లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.
గుంతల రోడ్ల మరమ్మతులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి లైన్ల పనులు పూర్తిచేయాలని, తాగునీటి ట్యాంకులను శుభ్రపరచాలని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కరెంట్, ఫ్యాన్లు, ఎలక్ట్రికల్ బోర్డుల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, ఆర్‌డీఓ రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ డీఈ శ్రీనివాస్, పంచాయతీ డీఈ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రామకృష్ణ తది...

ఘనంగా బక్రీద్ వేడుకలు

యాదాద్రి భువనగిరి. ఈ రోజు భువనగిరి పట్టణం లోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా నూతన ఇదఘా వద్ద ముస్లిం సుదారులు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గున్నారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి బక్రీద్ పండగ శుభాకాం... త్యాగంనికి ప్రతీక గా ప్రతి ఒక్కరు ఈ పండుగ చేసుకొంటారు అని తెలిపారు ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ తాంగేళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు అంజుమన్
కమిటీ అధ్యక్షులు MA రహీమ్ గారు అవైస్ చిస్తీ గారు మున్సిపల్ కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తదితరులు ...

డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

పినపాక వుదయం ప్రతినిధి (మే28) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఐకెపి వివోఏలు చేస్తున్న దీక్షలకు పినపాక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించా... కాంతారావు పిలుపుమేరకు ఐకెపి వివో ఏ ల దీక్షలకు
మద్దతు తెలిపినట్లు ... తెలిపారు. అనంతరం మండు టెండను సైతం లెక్కచేయకుండా దీక్షలు కొనసాగిస్తున్న ఐకెపి వివో ఏ ...

భక్తుల అన్నదాన సత్రం వద్ద ఉచిత అన్నదానం

మహాదేవపూర్ మే 28 (వుదయం ప్రతినిధి)

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో పుష్కరాలకు విచ్చేసిన భక్తుల కోసం గురువారం దేవాలయం ఆధ్వర్యంలో అన్నదాన సత్రం వద్ద ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.పుష్కర స్నానాల అనంతరం భక్తులు ఆహార సమస్యలు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రత్యేకంగా అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి రోజు భక్తులకు పరి శుభ్రమైన ఆహారాన్ని అందిస్తున్నారు. దేవస్థానం సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో అన్నదానం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదానం లో పరిశుభ్రత, నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని దేవస్థానం ఈఓ మహేష్ తోపాటు దేవస్థానం డైరెక్టర్లు మంచినీళ్లు దుర్గయ్య,దొడ్ల అశోక్, కుంభం, గంధసిరి సత్యనారాయణ, కేసత్తయ్య సూచించారు.సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ కాళేశ్వరం పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతోంది.

భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు

ఎంపీడీవో రవీంద్రనాథ్

మహాదేవపూర్ మే 28 (వుదయం ప్రతినిధి)

భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టే చర్యలను మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ పర్యవేక్షించారు మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో జరిగే సరస్వతి అంత్య పుష్కరాలలో వచ్చే భక్తులకు సౌకర్యార్థంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాళేశ్వరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ తెలిపారు గురువారం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు శుభ్రత మరియు రహదారులపై నీటి చల్లింపు కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నారు అని అన్నారు.పుష్కరాలకు భక్తులు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రధాన రహదారులు, ఘాట్‌లకు వెళ్లే మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో ప్రతి రోజు శుభ్రత పనులు చేపడుతున్నారు అని తెలిపారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగిస్తూ పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముఖ్య రహదారులపై నిరంతరం నీటి చల్లింపు నిర్వహిస్తున్నారు.ట్యాంకర్ల ద్వారా రోజుకు పలుమార్లు నీటిని చల్లడం ద్వారా దుమ్ము తగ్గిస్తూ, చల్లని వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించి, ఎక్కడైనా లోపాలు తలెత్తకుండా అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తున్నారు. భక్తుల ఆరోగ్యం మరియు సౌకర్యం దృష్ట్యా ఈ చర్యలు కొనసాగుతున్నాయి అన్నారు. భక్తులు పరిశుభ్రతను కాపాడటంలో సహకరించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సూచించిన ప్రదేశాల్లో వేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

భూరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నత్తి కోర్నేల్ నియామకం

అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలి : రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుగ్గ మైసన్న

హనుమకొండ టౌన్, మే 28 (వుదయం ప్రతినిధి) :

తెలంగాణ భూ రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దళిత రత్న నత్తి కోర్నేల్ నియమితులయ్యారు. గురువారం వరంగల్‌లో నత్తి కోర్నేల్ అధ్యక్షతన భూ రక్షణ సమితి ముఖ్య సమావేశం హనుమకొండ హంటర్ రోడ్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూ రక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుగ్గ మైసన్న ముఖ్య అతిథిగా హాజరై, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని నూతన కమిటీలను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బుగ్గ మైసన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో దశాబ్దాలుగా అసైన్డ్ భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్న నిరుపేద, దళిత, వెనుకబడిన వర్గాల రైతులకు ప్రభుత్వం పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ భూములపై హక్కులు లేకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి అసైన్డ్ భూముల కొనుగోలు, అమ్మకాలకు చట్టబద్ధమైన అనుమతులు ఇవ్వాలని కోరారు. నూతన కమిటీల వివరాలను వారు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ జిల్లాలకు నూతన అధ్యక్షులను ఈ క్రింది విధంగా నియమించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నత్తి కోర్నేల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికట్ల రాజయ్య, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు పాముల రమేష్, జనగామ జిల్లా అధ్యక్షుడు మిద్దెపాక మహేందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పందుల సారన్న, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మంద సాబయ్య, ములుగు జిల్లా అధ్యక్షుడు పెండేల సుందర్, రాష్ట్ర వైస్ చైర్మన్ అర్షం అశోక్ నియమించారు. ఈ సమావేశంలో భూ రక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెపాక సిద్దులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ దళిత రత్న డబ్బేట రమేష్, ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అసైన్డ్ భూముల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని

నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు భూ రక్షణ సమితి ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు.

మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

ధర్మసాగర్, మే 28 (వుదయం ప్రతినిధి) :

ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన చెట్ల మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అయన కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. 199798 పదో తరగతి బ్యాచ్ కు చెందిన తోటి విద్యార్థులు మహేష్ కుటుంబ పరిస్థితి తెలుసుకుని మానవత్వంతో ముందుకు వచ్చారు. గురువారం మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మిత్రులు, అతని భార్య, తల్లిదండ్రులు, తమ్ముడికి రూ.45 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబం ఒంటరిగా లేదని, తాము అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్నేహితులు మహేష్‌తో గడిపిన పాఠశాల జ్ఞాపకాలు నెమరు వేసుకుని భావోద్వేగానికి గురయ్యారు.

జీవితంలో నిజమైన స్నేహం విలువ ఇలాంటి సందర్భాల్లోనే తెలుస్తుందని అన్నారు. చిన్ననాటి మిత్రులు చూపిన మానవత్వాన్ని స్థానికులు అభినందించారు.

బక్రీద్ పండుగ సందర్భంగా అర్ధరాత్రి మరిపెడ చెక్పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్

మహబూబాబాద్ జిల్లా మే 28(వుదయం జిల్లా ప్రతినిధి

రేపు జరగనున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్‌ను జిల్లా ఎస్పీ . శబరీష్ అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.చెక్పోస్ట్ వద్ద కొనసాగుతున్న వాహన తనిఖీలను పరిశీలించిన ఎస్పీ, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. అక్రమ పశువుల రవాణాను పూర్తిగా అరికట్టాలని, చెక్పోస్ట్ గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.పశువులను తరలించే వాహనాలకు సంబంధించిన అనుమతి పత్రాలు, రవాణా డాక్యుమెంట్లను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు.

ప్రజలు శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని, పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు

తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి బోనగిరి రాజేష్ పటేల్ డిమాండ్

భూపాలపల్లి మే 28 (వుదయం ప్రతినిధి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి, మొక్కజొన్న పంటలు తడిసి రైతులు ఆందోళనకు గురయ్యారు.ఈ పరిస్థితిపై స్పందించిన టీఆర్‌పీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తడిసిన వరి ధాన్యం మరియు మొక్కజొన్నను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు

కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, లారీలు, హమాలీల కొరత కారణంగా కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతోందని ఆయన పేర్కొన్నారు.అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోవడం రైతులకు తీవ్ర ఆర్థిక భారంగా మారిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని బోనగిరి రాజేష్ తెలిపారు.

మండలానికి ఆరు ప్రీ ప్రైమరీ పాఠశాలలు

మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్

పెద్దవంగర, మే 28 (వుదయం ప్రతినిధి):

మండలానికి ఆరు ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పెద్దవంగర, చిట్యాల, వడ్డెకొత్తపల్లి, చిన్నవంగర, కొరిపల్లి, పోచంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ప్రీ ప్రైమరీ స్కూల్ గా ప్రభుత్వం ఎంపికైనట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల

చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రీ ప్రైమరీ స్కూల్స్ మంజూరు చేసిందని తెలిపారు. ఈ స్కూల్స్ ద్వారా చిన్నారులకు బాల్యదశ నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించడం తో పాటు, ఆధునిక పద్ధతుల్లో బోధన అందుతుందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. చిన్నారులకు ఆటల ద్వారా అభ్యాసం, అక్షరాల పరిచయం, ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో అవసరమైన మౌలిక వసతులు, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు.

సరస్వతి అంత్య పుష్కరాలలో ఒడిస్సీ నృత్య వైభవం

జయశంకర్ భూపాలపల్లి మే 28(వుదయం జిల్లా ప్రతినిధి)

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా దేవాదాయ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పరంపర ఫౌండేషన్ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సందర్భంగా గురువారం ఒడిస్సీ నృత్య కళాకారులు అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. భారతీయ ఆధ్యాత్మికత, సంగీతం, లయ, భావవ్యక్తీకరణల సమ్మేళనంగా సాగిన ఈ ప్రదర్శనలు విశేష ఆదరణ పొందాయి.కార్యక్రమం ప్రారంభంలో మంగళాచరణ్ ప్రదర్శించబడింది. మహాకవి కాళిదాసు రచించిన శ్యామలా దండకంలోని మాణిక్య వీణా శ్లోకాన్ని ఆధారంగా తీసుకొని మాతంగి దేవిని స్తుతిస్తూ ఈ నృత్యాన్ని ఆవిష్కరించారు. వీణా వాయిస్తున్న దేవి స్వరూపం, చంద్రకళ, కదంబవన విహారం, సంగీత ప్రియత వంటి భావాలను హావభావాలతో అద్భుతంగా ప్రదర్శించారు. అనంతరం త్రిఖండి ప్రణామం ద్వారా దేవతలకు, గురువులకు, ప్రేక్షకులకు నమస్కారం సమర్పించారు. తదుపరి "బట్టు" అనే స్వచ్ఛ నృత్య అంశాన్ని ప్రదర్శించారు. ఒడిస్సీ నృత్యంలో అత్యంత క్లిష్టమైన ఈ ప్రదర్శనలో వీణ, మృదంగం, మంజీరాలు, వేణువు వాయిస్తున్న శిల్ప భంగిమలను నృత్య రూపంలో ఆవిష్కరించి ఒడిశా దేవాలయ శిల్ప సంపదను ప్రతిబింబించారు. "పల్లవి" ప్రదర్శనలో సంగీతం, లయ, నృత్య కదలికల సమన్వయాన్ని ఎంతో సౌందర్యంగా ఆవిష్కరించారు. సంకరాభరణం రాగంలో సాగిన ఈ నృత్యం లయబద్ధ కదలికలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తదుపరి "శివ పంచాక్షరి" ప్రదర్శనలో పరమశివుని తాండవ రూపాన్ని శక్తివంతంగా చిత్రీకరించారు. జటాజూటంలో గంగాధరుడు, అర్ధచంద్రధారి, త్రిశూలధారి, డమరుక నాదంతో కామదేవుని దహనం చేసిన మహాదేవుని మహిమను నర్తకులు హావభావాలతో అద్భుతంగా ప్రదర్శించారు.చివరిగా "మోక్ష"మహాకాళి స్తుతితో కార్యక్రమం ముగిసింది. మహాకాళి దేవి ఉగ్రరూపం, సృష్టిస్థితిలయలకు మూలమైన ఆదిశక్తి స్వరూపాన్ని ఒడిస్సీ నృత్య భాషలో హృద్యంగా ఆవిష్కరించారు. భక్తి, శక్తి, తత్వబోధల సమ్మేళనంగా సాగిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచెత్తింది.సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ శాస్త్రీయ కళల వైభవాన్ని ప్రతిబింబిస్తూ కాళేశ్వరాన్ని ఆధ్యాత్మికసాంస్కృతిక కేంద్రంగా నిలుపుతున్నాయి.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

పెద్దవంగర,మే 28 (వుదయం ప్రతినిధి):

ప్రయాగరాజ్ నగరంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను టీడీపీ మండల అధ్యక్షుడు బైన బిక్షపతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజలకు సంక్షేమ పాలన అందించిన నాయకుడిగా ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందని వ్యాఖ్యానించారు. దేశానికి, ఉమ్మడి రాష్ట్రానికి విశేష సేవలందించిన ఎన్టీఆర్ కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రయాగరాజ్ కు వెళ్లిన నాయకులు ఎన్టీఆర్ జయంతి వేడుకలను అక్కడే నిర్వహించారు. కార్యక్రమంలో వేముల రఘు, సోమ వీరన్న, ఒరిగంటి మహిపాల్, బైన శ్రీనివాస్, దుంపల ఉప్పలయ్య, ఉపేందర్, పెద్ది మధు, రాములు,రాము పాల్గొన్నారు.

సరస్వతి అంత్య పుష్కరాలతో కాళేశ్వరంకు సరికొత్త కాంతులు

భక్త జనం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు

భూపాలపల్లి మే 28 (వుదయం విలేకరి)

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో సరస్వతి అంత్య పుష్కరాలతో కాళేశ్వరం సరికొత్త కాంతులీనుతోంది. కనీవిని ఎరగని స్థాయిలో భక్త జనం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే ఆనవాయితీ కొనసాగుతున్నా అధికారికంగా మాత్రం సంవత్సరం మే నెలలో సరస్వతి పుష్కరాలు జరుపుకోవడం తొలిసారి. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం సరస్వతి అంత్య పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఘనంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఉత్తరాదిన ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కాళేశ్వరంలో మొదలుపెట్టింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రదాయానికి రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో శ్రీకారం చుట్టింది.ఈ సంవత్సరం మే 21న కాళేశ్వరంలో ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాల్లో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. పుష్కర స్నానాలకు రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతోంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోతోంది. వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ నదీ తీరం భక్తుల రాకతో సరికొత్త శోభను సంతరించుకుంది. ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానాలు, మరో వైపున త్రివేణి సంగమానికి చీరె, సారె సమర్పించడం, నీటి పక్కన సైకత లింగాలకు ప్రత్యేక పూజలు, వేద పండితుల మంత్రోచ్చారణలతో కాళేశ్వరంలోని త్రివేణి సంగమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నది తీరంలో పూర్వీకులను స్మరించుకుంటూ భక్తులు పితృ తర్పణాలు చేస్తున్నారు. సాధారణంగా తమ కుంటుంబ సభ్యులు చనిపోయిన రోజున అమావాస్య శ్రాద్ధం నిర్వహించే తంతు కొనసాగిస్తుంటారు కానీ పుష్కర నది తీరంలో తీర్థ విధి నిర్వహించు కునేందుకు ఎక్కువ ప్రాధాన్యత భారతీయ సాంప్రాదాయం ఇస్తుంటుంది. ఏటా తమ కుటుంబ సభ్యులకు తిథి కార్యం చేసినప్పుడు మూడు తరాలను తమ గోత్రీకులతో పాటు, చనిపోయిన బంధువులు, స్నేహితులను కూడా స్మరిస్తూ వారి పేరిట పిండ ప్రధానం చేయడం అత్యంత శ్రేయస్కరంగా భావిస్తుంటారు. ఇలాంటి ప్రతి అంశానికి ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి, సాంప్రాదాయలను పాటించేందుకు త్రివేణి సంగమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. మే 21వ తేదీన ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు జూన్ 1వ తేదీతో ముగియనున్నాయి. సరస్వతి అంత్య పుష్కరాలు 8వ రోజున కాళేశ్వరానికి భక్తుల సంఖ్య మరింత ఎక్కువగా పెరిగింది.ఇకపోతే సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరంలో అత్యంత హైలెట్ గా నిలుస్తోంది త్రివేణి సంగమంలో నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి, భాషా సాంస్కృతిక, సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు నిలుస్తున్నాయి. నదీ హారతి కార్యక్రమం నిర్వహించేందుకు ప్రతి రోజు కాశీలో నది హారతి నిర్వహించే పండితులతో నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు రాత్రి త్రివేణి సంగమ తీరాన భారీ సెట్టింగ్స్, విద్యుత్తు వెలుగుల మధ్య నిర్వహిస్తున్న హారతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రతి రోజు జరిగే సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఈ హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించలేని భక్తులు ఎక్కడి నుండైనా టీవీలు, సెల్ ఫోన్స్ ద్వారా ప్రత్యక్షంగా తిలకించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రతి రోజు రాత్రి 45 నిమిషాలకు పైగా నిర్వహించే హారతి కార్యక్రమాన్ని వీక్షించి భక్తులు స్వస్థలాలకు తిరుగు ప్రయాణం అవుతున్నారు. ఇంకా 4 రోజులు మాత్రమే సరస్వతి అంత్య పుష్కరాలు జరుగనున్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ప్రతి రోజు కాళేశ్వరం త్రివేణి సంగమంలో నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం నిర్వహించే కాశీ పండితులు గురువారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి సన్నిధిలో కర్పూర హారతి అంటూ కార్యక్రమం నిర్వహించారు.గర్భాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంతో కాళేశ్వరం ఆలయ ప్రాంగణమంతా హర హర మహాదేవ శంభో శంకర స్వామి స్మరణతో మారుమ్రోగింది. స్వామి దర్శనానికి క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులు కర్పూర హారతి కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వీక్షించి మంత్రముగ్ధులయ్యారు.

వడ దెబ్బతో వృద్ధురాలు మృతి

మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సర్పంచ్ జినుకుల కనకమల్లు.

చెన్నారావుపేట మే 28 (వు దయం న్యూస్ ప్రతినిధి)

చెన్నారావుపేట మండల కేంద్రంలోని వడ దెబ్బతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని నెంబర్ 2 కాలనీ మాధవనగర్ లో చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ జినుకుల కనకమల్లు పరామర్శించారు. చెన్నారావు పేట మండలం ఉమ్మడి ఎల్లయగూడెం నెంబర్ 2కాలనీ మాధవనగర్ కి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్ నానమ్మ రూపిక సారమ్మ వడ దెబ్బతో ఈ రోజు మరణించారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు వారి స్వగృహానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భాషబోయిన రమేష్ ఉప సర్పంచ్ పానుగంటి కొమురయ్య మాజీ ఎంపీటీసీ భాషబోయిన వెంకన్న మాజీ వార్డు మెంబర్ మంచోజు వెంకన్న అలువల లక్ష్మి నర్సు కర్రే రాజకుమార్ జంగిలి జనార్దన్ భాషబోయిన జనార్దన్ తదితరులు పాల్గొన్నారు

జిల్లావ్యాప్తంగా కండ్లు మూసుకొని తిరుగుతున్న విద్యాశాఖ అధికారులు.

విచ్చలవిడిగా అడ్మిషన్ క్యాంపెనింగ్ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు. ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్.

భూపాలపల్లి మే 28 (వుదయం ప్రతినిధి) :

భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలు విచ్చలవిడిగా ఫ్లెక్సీలు కడుతూ అడ్మిషన్ క్యాంపెనింగ్ చేస్తున్నారు అని అన్నారు ఏమాత్రం నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐజిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ్డు స్మరణ కుమ్మరి రాజకుమార్ మాట్లాడుతూ... విచ్చలవిడిగా అడ్మిషన్ క్యాంపనింగే చేస్తూ ఫ్లెక్సీలు కడుతూ కరపత్రాలు పట్టుకుని ఇంటింటా ప్రచారం చేస్తున్నారని అన్నారు జిల్లా లో ఇప్పటికే 60% బుక్ స్టాల్ పర్మిషన్ లేకుండా బుక్స్ అమ్ముతున్నరూ అన్నారు ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలను విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోతే ప్రభుత్వ రంగంలో నడుస్తున్న స్కూళ్లలో అడ్మిషన్ కాకుండా మూతపడి పేద విద్యార్థులకు తీరని నష్టం చేయడమే దీని లక్ష్యమని వారన్నారు వెంటనే విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోతే భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రవణ్ వంశీ రాకేష్ నిర్మల్ శ్రావణ్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు...

ఘనంగా బక్రీదు పండుగ వేడుకలు



ఖానాపురం, మే 28 (వుదయం ప్రతినిధి)

ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థన (నమాజ్) చేసి ఒకరినొకరు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ గ్రామం సుభిక్షంగా ఉండాలని హిందువులు ముస్లింలు అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండాలని

సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని పిల్లా పాపలతో సంతోషంగా ఉల్లాసంగా ఉండాలని మతాలు వేరైనా మనుషులందరూ ఒకటేనని కులలు మతాలు తేడా లేకుండా సంతోషంగా ప్రజలందరూ ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు ముస్లిం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మసీదుల సదర్ లు కమిటీ బాధ్యులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

భూపాలపల్లి మే 28(వుదయం విలేకరి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మాచర్ల వేణు కుమారుడు మాచర్ల ఉమేష్ చంద్ర. రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ వెల్ఫర్ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇటీవల పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణయ్యారు

ఈ సందర్భంగా గురువారం ఉమేష్ చంద్రను వేములపల్లి లో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ పద్మశాలి సంఘం నాయకులు చేనేత కార్మికులు కుసుమ రవి సదానందం. బూర విజయకుమార్. మునుకుంట్ల రాయమల్లు. ఎలగొండ రాజు. వలకట్ల రమేష్ తదితరులు ఘనంగా సన్మానించారు

ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే మా లక్ష్యం.

బాలవికాస్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం.
గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజు.

ఖానాపురం, 28 (వుదయం ప్రతినిధి):

గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా సర్పంచ్ పాలకవర్గం ముందుకు వెళుతున్నట్లు గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజు తెలిపారు. మండలంలోని రాగంపేట గ్రామంలోని బాల వికాస్ ఆధ్వర్యంలో గతంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయగా కొన్ని రోజులు నడిచిన తర్వాత ప్లాంట్ చెడిపోయి ఆగిపోవడంతో సర్పంచ్ పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకొని జిపి తీర్మానం చేసి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే లక్ష్యంతో చెడిపోయిన వాటర్ ప్లాంట్ కు మరమ్మతులు చేయించి పాలకవర్గం గ్రామస్తుల సమక్షంలో సర్పంచ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీసం రాజిరవీందర్, వార్డు సభ్యులు కుందన పల్లి జానయ్య, గోడ్డేటి రాంబాబు, నాలం చంద్రకళ. నాయకులు దుగ్యాల రాజేశ్వర్ రావు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతరించిపోతున్న చిందుయక్షగాన కళాకారులు

చిట్యాల మే 28(వుదయం ప్రతినిధి)

చిందుయక్షగాన కళా అంతరించిపోతుందని చిందుయక్షగాన కళాకారుడు గడ్డం ధనంజయ ఆవేదన వ్యక్తం చేశారు చిట్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలోని ఐదు రోజుల నుండి చిందు యక్షగాన కళాకారులు ప్రదర్శనలు నిర్వహించారు ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ప్రదర్శనలో కళాకారుడు గడ్డం ధనంజయ మాట్లాడుతూ తిరుమలాపూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం ప్రదర్శన చేశామని ఇప్పుడు ఆరు ప్రదర్శనలు సతీ సావిత్రి నాటకము తో గ్రామంలో మా ఆటలు ముగింపు అవుతాయని ,మా తాత ముత్తాతల వారసత్వం నుండి ఈ ప్రదర్శనలు ఇస్తున్నామని అన్నారు మాదిగ కులస్తులను యాచించే వాళ్లము సింధు కళాకారులం వీధి నాటకాలను ,రాస్తలై రా దాటుకుంటూ కన్న పిల్లలను పదిలేసి సంచార జీవితాన్ని గడుపుతూ ఎక్కడ పడితే అక్కడికి వెళ్లి మా కల నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాము అని అన్నారు ఇతి సాలను, పురాణాలను రంగ స్థలంపై అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తూ పాటలు పాడుతూ దరువులు వేస్తూ, డప్పు, తాళం, మధ్యలో వంటి సాంప్రదాయాల వాయిద్యాలను వాడుతామని మరియు ప్రభుత్వ పథకాల అవగాహన కల్పించే విధంగా ఎన్నో వేదికమీద ప్రదర్శనలను చేస్తున్నామని నేటి ఆధునిక కాలంలో జీవన ప్రమాణాలు మారడంతో నా ప్రాచీన కళ అంతరించిపోయే ప్రమాదం ఉందని మాకు ఆదరణ తగ్గిందని మా కళాకారులను ఆదుకోవడానికి సంప్రదాయాలు కాపాడుకోవడానికి ప్రభుత్వం ద్వారా ఏదైనా సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో గడ్డం నీలకంఠం, రాజేశ్వర్ ,కనకయ్య , శంకర్ ,పెద్ద సమ్మయ్య, గడ్డం శంకర్, సంజీవ తదితరులు పాల్గొన్నారు

రైతు పట్టించుకోక గాలిలో సంచరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

పంటను రోడ్డుపై వేసి నిప్పంటించిన,చలించని ప్రభుత్వం
రైతు గోస యాత్ర కాదు బీజేపీ పార్టీ ప్రచార యాత్ర
మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి
మే 28(వుదయం జిల్లా ప్రతినిధి)

రైతు సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు గాలిలో సంచరిస్తున్నరాని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆరోపించారు జయశంకర్ భూపాల పల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిపాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమాగం ఉందని ప్రభుత్వ వైఫల్యాల మధ్య రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి కాక, ఎగుమతి అయిన ధాన్యం దిగుమతి రైతులు అరిగోస పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గాలిలో తిరుగుతున్నాడని ముఖ్యమంత్రి స్వయాన ఆయన నియోజకవర్గం లో కూడా రైతులు రోడ్డు ఎక్కి నిరసన తెలిపే అద్వాన పరిస్థితి ఏర్పడింది అంటే ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని చెయ్యాలని అన్నారు ఇంకో రెండు మూడు రోజులో వర్షాలు పడే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని మండిపడ్డారు వర్షాలు పడి ధాన్యం తడిచే పరిస్థితి ఏర్పడితే తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు రైతు గోస బీజేపీ భరోసా యాత్ర అని మొదలు పెట్టిన రాష్ట్ర బిజెపి నాయకత్వం మరీ వాళ్ళు రైతుల గోస చూడటానికి వచ్చినట్టు లేదు,బీజేపీ ప్రచారానికి వచ్చినట్టు హంగు ఆర్భాటాలు చేస్తున్నదని ఆరోపించారు ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తో వ్యవహరించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశం ద్వారా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నానని దయచేసి మీ యొక్క మక్క పంటలు, వరి కోసిన తరువాత మీ యొక్క పంట పొలాలు కాలపెట్టడం వల్ల పర్యావరణం తో పాటు మీ యొక్క ప్రాణాల మీదకు వస్తుంది కాబట్టి పంట పొలాలను దగ్ధం చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిదని అదే విదంగా అధికారులు ఈ వేసవి కాలంలో ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మంచినీటి సమస్యలు తలేతున్నాయి కాబట్టి వాటిని పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏదైన అత్యవసర పరిస్థితిలో తప్ప బయట

తిరగొద్దని, ముఖ్యంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.శిలాఫలకాలను ధ్వంసం చేసి శునకానందం పొందుతున్నారని,మీరు పాటించే సంప్రదాయాన్ని మీ తరువాత వచ్చే వాళ్ళు కూడా పాటిస్తారని హెచ్చ

ఘనంగా బక్రీద్ వేడుకలు

చిట్యాల మే 28 (వుదయం ప్రతినిధి)

చిట్యాల మండల కేంద్రంలోని కౌసర్ ఏ మజీద్ ఆవరణలోని ఈద్గా మైదానంలో గురువారం చిట్యాల మండల ముస్లింలు ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నమాజు చేసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో బక్రీద్ పండుగ ఒకటి త్యాగం ప్రేమ దైవభక్తికి ప్రతిరూపం గా బక్రీద్ పండుగ అని తెలియజేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిట్యాల సతీష్ మాట్లాడుతూ పండుగలు ప్రతి సమాజంలో సంస్కృతిని తెలియజేస్తాయని ముఖ్యంగా ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు

అజమత్మియా హైదర్బాషా వైస్ ప్రెసిడెంట్ షఫీ జాయింట్ సెక్రెటరీ అక్బర్ ట్రెజరర్ షేక్ హుస్సేన్ కమిటీ సభ్యులు ఆటో అంకుష్ జలీల్ అశ్మతావలి అల్లి పాషా ఆరిఫ్ తిరుమలాపురం నవాబుపేట మండల కేంద్రంలో చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు

సారా రక్కసి కోరల్లో గిరిజన గ్రామాలు

చర్ల మే 28.(వుదయం ప్రతినిధి)

సారా రక్కసి కోరలకు గిరిజన గ్రామాల ప్రజలు బలవుతున్నారు. విప్ప సారా తాగే ఆదివాసీలు రసాయనాలు కలిపిన సారా తాగి మృత్యువాత పడుతున్నారు. మందుబాబుల అలవాటును ఆసరాగా చేసుకొని కొన్ని గ్రామాల్లో గుడుంబా తయారీ ఒక కుటీర పరిశ్రమలాగా మారింది. ఇలాంటి గ్రామాల్లో గోరుకొండ గ్రామం ఒకటి ఇక్కడ వెళ్లి చూసిన వారు ఎవరైనా ఆశ్చర్య పోక తప్పదు ఎక్కడ చూసినా గుడుంబా తయారీకి వాడుతున్న డ్రమ్ములు, పెద్ద వాటర్ ట్యాంక్ లు దర్శనమిస్తున్నాయని అనడంలో అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. అక్కడ పరిస్థితి చూస్తుంటే చూడడానికే అంత భయంకరమైన దృశ్యాలతోపాటు, విపరీతమైన దుర్గంధం వెదజల్లుతోంది అక్కడికి వెళ్లిన మహిళలు వాంతులు చేసుకోవడం చూస్తే ఏంటి ఇంత దారుణమైన పరిస్థితి ఉందా అనిపించక తప్పదు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు ఈ గ్రామాన్ని కన్నెత్తి కూడా చూడక పోవడం పై ఇక్కడ ఆదివాసీ మహిళలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసీ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే ఈ అమోనియ, బ్యాటరీ, చిట్టుతో తయారు చేసిన సార త్రాగి చనిపోయిన అమాయక ఆదివాసీ ప్రాణాలంటే లెక్క లేదా ఇంకా ఎన్ని కుటుంబాలు రోడ్డున పడితే ఎక్సైజ్ శాఖ అధికారులు వస్తారని ఇక్కడి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలే ఒక వ్యక్తి మృతి చెందగా ఇంకొక వ్యక్తి చావు బ్రతుకుల మధ్య మంచానికి పరిమితమై కుటుంబానికి చేదోడు వాదోడుగా పనిచేసే పెద్ద దిక్కు మంచాలోనే ఉండడంతో కుటుంబ సభ్యులు పడుతున్న భాద వర్ణనాతీతం. ఒక్కప్పుడు ఆదివాసీ గ్రామాల్లో సాంప్రదాయంగా ఇప్పపూవ్వు, బెల్లం తో తయారు చేసే సార తయారు చేసి తమ ఇంట్లో పండగల సందర్భంలో దాన్ని సేవించేవారని

దాని వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కావని ఇప్పుడు ధనార్జన కోసం అమోనియ, బ్యాటరీ, చిట్టుతో తయారుచేసే సారా తాగడం వల్ల,శరీరంలో అవయవాలు చెడిపోయి చనిపోవడం జరుగుతుంది అని గ్రామస్తులు వాపోతున్నారు. డ్రమ్ములు లో నిల్వ ఉంచిన సార చూస్తుంటే చాలా భయంకరంగా ఉంది. పెద్ద పెద్ద నీళ్ల ట్యాంకులు, డ్రమ్ములు ఇక్కడ దర్శనం ఇస్తున్నాయి.సార కాసే అప్పుడు వచ్చిన చెడు ఊట పెద్ద గోతుల్లో నిల్వచేయ్యడంతో ఆ ప్రదేశం అంతా దుర్గంధం వెదజల్లుతోంది. చిన్న చిన్న పిల్లలు ఉన్నా కనీసం ఆరోగ్యం చెడిపోతుందని ఆలోచన కూడా వారికి లేదంటే దబ్బే పరమావధి గా పనిచేస్తున్న వీరిపై ఎక్సైజ్ శాఖ అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఇక్కడి గ్రామస్తులు తెలిపారు.

దంత వైద్యశాల ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే

చర్ల మే 28.0వుదయం ప్రతినిధి

చర్ల గ్రామంలో డాక్టర్ పెద్దాడ. గీతానంద్ నూతనంగా ఏర్పాటు చేసిన "ధన్వంతరి దంత వైద్య శాల"ను భద్రాచలం శాసనసభ సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల ప్రస్తుత రోజుల్లో దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వీటికి నాణ్యమైన వైద్యం స్థానికంగా అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ క్లినిక్‌ను తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. వైద్యుడిగా తనకున్న అనుభవంతో చెప్తున్నానని, ప్రజలందరూ ఆరోగ్య విషయాల్లో, ముఖ్యంగా దంత సంరక్షణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజలకు ఈ వైద్యశాల ద్వారా మెరుగైన సేవలందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంప్రసాద్, దివ్యనయన, జాన్, రవికుమార్, తిరుపతి, శ్రావణి, హారిక, పూజ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

పారదర్శకంగా, సత్వరంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

హసన్ పర్తి, మే28 (వుదయం ప్రతినిధి):

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా సత్వరంగా పూర్తి చేయాలని హసన్ పర్తి సీఐ మహేందర్ సూచించారు.

గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని సిద్దాపూర్, అర్వపల్లి గ్రామాల్లో ఐకెపి నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ కొనుగోలు కేంద్రాల సిబ్బందితో,రైతులతో మాట్లాడారు. కొనుగోలు ప్రక్రియ, సమయానుకూల చెల్లింపులు, ధాన్యం నాణ్యత తనిఖీలు రైతులకు అందుతున్న మద్దతు వ్యవస్థల గురించి ఆయన ఆరా తీశారు. రైతుల సమస్యలను విని, ప్రక్రియ సక్రమంగా సాగేందుకు అవసరమైన సూచనలు చేశారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలని, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని సీఐ మహేందర్ సూచించారు.

ప్రభుత్వ స్థలాల్లోనే మురికినీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేయాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

మధిర మే 28 వుదయం, ప్రతినిధి:

మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా మురికినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ స్థలాల్లోనే ఎస్టీపీ ప్లాంట్ల ఏర్పాటు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మిర్యాల వెంకటరమణ గుప్తా,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రంగా శ్రీనివాసరావు, బెజవాడ రవిబాబు,తన్నీరు రామకృష్ణ, తాసిల్దార్ బండి రాంబాబు,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,పబ్లిక్ వర్క్స్ ఈఈ రంజిత్ కుమార్,మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత,వైస్ చైర్మన్ కోనాధని కుమార్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, సిద్ధంశెట్టి సందీప్ తదితరులు

ప్రభుత్వ స్థలాలను పరిశీలించి ఎస్టీపీ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు.పట్టణంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడి, మురికినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా తీసుకుంటున్న ఈ చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అకాల వర్షా నికి నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

బిజేపీ నాయకులు తంబళ్ల రవి

దమ్మపేట, మే 28 (వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో గురువారం ఉదయం గాలివానల వల్ల నష్టపోయిన మామిడి రైతులను పరామర్శించిన బిజెపి నాయకులు తంబళ్ల రవి, ఆయన మాట్లాడుతూ అకాల వర్షం వల్ల మామిడి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని,మామిడి రైతులను ఆదుకోవడం చాలా అవసరం,చేతికొచ్చిన పంట చేజారిపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతో కుంగిపోతారు,ఇలాంటి క్లిష్ట సమయంలో వారికి తక్షణ సాయం అందించడం ప్రభుత్వం బాధ్యత,రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే నష్టపోయిన తోటలను సందర్శించి,క్షేత్రస్థాయిలో సర్వే జరిపి నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేయాలనీ,నష్ట పోయిన రైతులకు వెంటనే న్యాయం చేయాలని బీజేపీ నాయకులు తంబళ్ల రవి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చవ్వా నాగేశ్వరరావు, సయ్యద్ మేహారాజ్, రాజని శ్రీను పాల్గొన్నారు

బక్కని నర్సింహులు దిష్టిబొమ్మ దహనం క్షమాపణ చెప్పాలి

సూర్యాపేట, వుదయం మే 28:

తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడినందుకు టీటీడీపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు దిష్టిబొమ్మను తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దహనం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మాట్లాడుతూ, మంగళగిరిలో జరిగిన టీడీపీ మహానాడులో బక్కని నర్సింహులు “తెలంగాణ అనే పదం డిక్షనరీలో లేదు” అని వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండించారు. “తెలంగాణ అనేది డిక్షనరీలో వెతికే పదం కాదు. ఇది నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవ పోరాట ప్రాంతం. వందల ఏళ్ల క్రితమే త్రిలింగదేశంగా వర్ధిల్లింది. తెల్లాపూర్ శాసనంలో కూడా తెలంగాణ ప్రస్తావన ఉంది. చరిత్ర చదవకుండా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు” అని హెచ్చరించారు.తెలంగాణ ప్రజలకు బక్కని నర్సింహులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భాషిపంగు సునీల్, అధికార ప్రతినిధి ఏనుగు సంతోష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేష్ నాయక్, జిల్లా నాయకులు దారవత్ వెంకటేష్ నాయక్, జక్కలి గోపి, చింత కాయల మహేష్ పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలి

కుంభం నాగరాజు డిమాండ్

సూర్యాపేట, వుదయం ప్రతినిధి మే 28:

పట్టణంలో గత కొన్ని నెలలుగా చేపట్టిన అండర్ డ్రైనేజీ మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం టిఆర్పీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత నవంబర్‌లో టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేసినా ఇప్పటివరకు 48 వార్డుల్లోని వీధులన్నీ గుంతలతో ఉన్నాయని ఆరోపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ నుంచి వర్షాలు, జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు, స్కూల్ వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. వర్షాలు ప్రారంభం కాకముందే మరమ్మతులు పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో టిఆర్పీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, సూర్యాపేట మండల అధ్యక్షుడు సోమ గాని లింగస్వామి, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్,

జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్, వల్లాల సైదులు, ఆరాల రమేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సూపర్ సైదులు, బోడపట్ల మధు గౌడ్, చింతల మురళి, వట్యాల శేఖర్,కాంటేకార్ రఘుమోహన్, దీపమాల, వర్రె కవిత యాదవ్,గుండారపు సంజన ఆర్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి

ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగిస్తాం : ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి మే 28(వుదయం ప్రతినిధి) ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు 103 జయంతి కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ సత్తుపల్లి పట్టణం లో ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా తెలుగువాడి ఆత్మ గౌరవం నిలబెట్టిన స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగిస్తామని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు చల్లగుళ్ల కృష్ణయ్య వెళ్లి జగన్ మోహన్ రావు దొడ్డకుల గోపాలరావు ఎండి గఫ్ఫార్ ఎండి షరీఫ్ షేక్ కరీముల్లా రాజా మేడ వెంకటేశ్వరరావు గాదె చెన్నారావు కమల్ పాషా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...

హమాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శీలం నర్సింహారావు

మధిర మే 28, వుదయం ప్రతినిధి:

ఆల్ హమాలీల(సిఐటియు) నాలుగో రాష్ట్ర మహాసభలు జనగాం పట్నంలో ఈనెల 30న జరగబోతున్నాయని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శీలం నరసింహారావు కోరారు.గురువారం బోడెపూడి భవన్ నందు జరిగిన హమాలీల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభల్లో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అలానే రేట్లు ఒప్పందానికి చట్టబద్ధత కల్పించాలని,నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, చదువుకుంటున్న అమాలీల పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని, 60 సంవత్సరాలు దాటిన హామాలి కార్మికులకు 5000 పెన్షన్ ఇవ్వాలని, పని ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాన్ని ,మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు జనగామలో సిఐటియు నాలుగో రాష్ట్ర మహాసభకు పెద్ద ఎత్తున హమాలీలు హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పడకంటి మురళి, హమాలీల జిల్లా నాయకులు చింతల నాగరాజు, హమాలీల జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి బోయిన రాము, హమాలీల జిల్లా నాయకులు శ్రీను,హామలి రాష్ట్ర కమిటీ సభ్యులు నామాల శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు,ఆల్ హమాలీల పట్టణ ఉపాధ్యక్షుడు రేడపంగి ప్రసాద్తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మేళ్లచెరువు /హుజూర్నగర్
మే 28 (వుదయం ప్రతినిధి):

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కందుల సురేష్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం పేదప్రజలే దేవుళ్లు గా భావించి మూడున్నర దశాబ్దాల సినీజీవితంలో ఎన్నో విజయాలు చూసి రాజకీయ రంగంలో ప్రవేశించి రాజకీయాలు అధికారం కోసం కాదు ప్రజలకు సేవచేయటమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమపథకాలను ప్రవేశపెట్టిన మహానాయకుడు ఎన్టీఆర్ అని,తెలుగుదేశంపార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం లోకి వచ్చి పేదవారి సంక్షేమం లోనే ఆనందాన్ని చూసినఎన్టీఆర్ అన్న అని మహిళలు కోసం మహిళా యూనివర్సిటీ నీ మరియు అస్తిలో సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు అని ఎన్టీఆర్ను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.